సూర్య
స్వేచ్ఛ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 27 | డిసెంబర్ | 2024 | పేజీలు : 20



## ములుగు సీఐ శంకర్ ని పరామర్శించిన మంత్రి సీతక్క



2 లో



# హౌసింగ్ కే...
# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 26: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం హౌసింగ్ శాఖ కు ప్రభుత్వం అప్పగించనుంది. దీంతో హౌసింగ్ శాఖ నుంచి ఇతర శాఖలకు వెళ్లిన సిబ్బందిని తిరిగి సొంత శాఖ కు రప్పిస్తున్నారు. గతంలో ప్రభుత్వం చేపట్టే ఇండ్ల నిర్మాణం హౌసింగ్ శాఖ పర్యవేక్షిం చేది. జిల్లాలో ఈఈ, డిఈలు, ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది ఉండేవారు. ప్రభుత్వ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వీరి ఆధ్వర్యంలోనే జరిగేది. లబ్దిదారులకు సిమెంట్ ఇతర సామాగ్రితో పాటు చెల్లింపులు వీరే చూసే వారు. గత పదేళ్లుగా హౌసింగ్ శాఖ మిగతా 2లో..

గతంలో ఇతర శాఖలకు వెళ్లిన సిబ్బంది తిరిగి హౌసింగ్ శాఖకు

యాప్ ద్వారా కొనసాగుతున్న లబ్దిదారుల సర్వే

---

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి

అట్టహాసంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం

ప్రెస్ క్లబ్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



8 లో

వెంకటేశ్వర స్వామి దేవాలయంపై

# రాజకీయాలొద్దు

అసంపూర్తిగా ఉన్న ఆలయం పై రాద్ధాంతం చేస్తున్నారు

దేవాలయం మా ఒక్కరిది కాదు ప్రజలందరిది

నిర్మాణం పూర్తి చేసి టీటీడీ లేదా ఎండోమెంట్ కు మేమే అప్పగిస్తాం

మేము భక్తునిగా భగవంతుడి సేవకులం మాత్రమే

ప్రభుత్వం, జిల్లా మంత్రులు ఆలోచించాలి

విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



6 లో

# ములుగు సీఐ శంకర్ ని పరామర్శించిన మంత్రి సీతక్క



వేలేరు, డిసెంబర్ 23 సూర్య న్యూస్ : ములుగు సీఐ వంగపెల్లి శంకర్ తండ్రి మల్లయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క గురువారం శంకర్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేలేరులోని శంకర్ ఇంటికి చేరుకుని మృతుడు మల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భరోస ఇచ్చారు. పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు అశోక్, మండల ఇన్చార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు సద్దాం హుస్సేన్, విజయపురి మల్లికార్జున్, కీర్తి వెంకటేశ్వర్లు, రాజమల్లయ్య, కత్తి సంపత్, అమర్సింగ్, రమేష్, బిల్లా యాదగిరి, రమేష్, పార్టీ నాయకులు సంపత్, లక్ష్మణానాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. వేలేరులోని కస్తూరిబా బాలికల వసతి గృహంలో పని చేస్తున్న సిబ్బంది తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని మంత్రి సీతక్కకు వేలేరులో వినతి పత్రం అందిస్తున్న కస్తూరిబా బాలికల వసతి గృహంలో పని చేసే సిబ్బంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు మంత్రి సీతక్కను షాలువలతో సన్మానించారు...

# నేడు సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు శుక్రవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రస్థాయి పోటీలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభిస్తారు. వివిధ క్రీడాంశాలలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయగా శుక్రవారం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు వేగవంతంగా పూర్తి చేయాలి



వరంగల్, డిసెంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లాపరిషత్తు ముఖ్య కార్యని ర్వాహక అధికారి, ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామిరెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పట్టణం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 35వ డివిజన్ శివనగర్, 38వ డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి స్థితిని తెలుసుకున్నారు. డివిజన్ లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఇంతవరకు ఎన్ని సర్వే చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన అధికారులకు సర్వే తీరుపై పలు సూచనలు చేశారు. నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్ , మెప్మా టిఎంసి రమేష్, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కే .... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి..

పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం హౌసింగ్ శాఖలో పని చేసే అధికారులు, సిబ్బందిని ఇతర శాఖ లకే కేటాయించనుంది.

ఇతర శాఖలకు వెళ్లిన...

గత ప్రభుత్వం హౌసింగ్ శాఖ లో పని చేసే అధికారులు, సిబ్బంది మున్సిపల్ , పంచాతీరాజ్ తదితర శాఖ లకు కేటాయించింది. సిబ్బంది కేటాయింపులతో జిల్లా కు ఒకరు లేదా ఇద్దరు మాత్రమే మిగిలారు. ప్రతి జిల్లాలో డిఈ స్థాయి అధికారి మాత్రమే ఉండగా కొన్ని చోట్ల ఒకరిద్దరు సిబ్బంది ఉన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ బాధ్యతల్ని ఇతర ఇంజనీరింగ్ శాఖ లకు అప్పగించింది. ఒక్కో జిల్లాలో ఒక్కో శాఖ కు ఇచ్చారు. పంచాయతీ రాజ్, అర్ అండ్ బీ, సోషల్ వెల్ఫేర్ వంటి ఇంజనీరింగ్ విభాగాలు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించేవి. నోడల్ ఆఫీసుగా హౌసింగ్ శాఖ ను ఉంచి నిర్మాణ ప్రక్రియ పూర్తి గా ఆయా ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టాయి. మిగిలిన ఒకరిద్దరు అధికారులు, సిబ్బంది నోడల్ ఏజేన్సీ ఆఫీసులో ఉంటూ నిర్మాణ పక్రియను మానిటరింగ్ చేసేవారు. అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హౌసింగ్ శాఖ నుంచి ఇతర శాఖలకు వెళ్లిన సిబ్బంది ని తిరిగి తమ సొంత శాఖకు రప్పిస్తుంది. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ



బాధ్యతల్ని ఈ శాఖ కు అప్పగించనుంది. ఇప్పటికే పలు జిల్లాలో డిఈలు, ఏఈలు విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ.

# సిపిఐ శత దినోత్సవ వేడుకలు




వెంకటాపురం నూగూరు డిసెంబర్ 26 సూర్య మెజర్ న్యూస్: భారత మ్యూనిస్టుపార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా వాడవాడలా మండల పట్టణ జిల్లా కేంద్ర ల్లో ఎర్ర జెండాలు ఎగురవేసి పార్టీ ప్రాముఖ్యత ను వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నసీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోటమల్లికార్జునరావు మాట్లాడుతూ పేదల కోసం కార్మికుల కోసం కర్శకుల కోసం శ్రామిక వర్గాలక వర్గాల కోసం పుట్టి ఎన్ని ఆటుపోట్లు ఎదురైన అదరక బెదరక ముందుకు సాగిపోతున్నందని భవిష్యత్ కమ్యూనిస్టిపార్టీల దేనని పాలకులు ఎన్ని కుట్రలు పన్నినా వెనుకాడక ముందుకు సాగుతామని ప్రజల పక్షాన ముందుండి పనిచేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అందిన సమాచారం ప్రకారం పండగ వాతావరణం లో జెండా ఆవిష్కరణలు జరిగినట్లు తెలియజేయడం జరిగింది. వెంకటాపురం లో జిల్లా కార్యదర్శి జెండా ఎగురవేయగా వాజేడు మం డలంలో ఆచంట ప్రసాద్ ఏటూర్ నగరంలో ఎండి నాసర్ ఎగురవేసి నారు కట్ల రాజు ఏ ఆదినారాయణ జిల్ మల్లయ్య బొల్లే నరసింహారావు సిహెచ్ లక్ష్మినారాయణ జి రాము కె శ్రీనివాస్ బి వెంకటేశ్వర్లు తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



## యువజన కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



రేగొండ,డిసెంబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు మేకల శివ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోటి యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్టింగ్ చేయించి శాలువా తో సన్మానం చేసి ఘనంగా జరిపారు.ఈ వేడుకలలో రేగొండ మాజీ ఎంపీపీ పున్నం రవి, రేగొండ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పట్టెం శంకర్, రేగొండ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణోత్ రవీందర్ నాయక్,ఏంజలా భిక్షపతి, రేగొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోయిల క్రాంతి, తరుణ్, పుణ్ణం ప్రవీణ్,సామల సురేందర్ ,కొమ్మూరాజు భాస్కర్,రత్న మధు,మేకల రాజు,పల్లె రజినీకాంత్,దొగ్గల స్వామి,కోయిల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం



కాటారం, డిసెంబర్ 26, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన తోడే శ్వేత వంశీకృష్ణ దంపతుల కుమారుడు శ్రీతిక్ వేదన్ష్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని అనాధాశ్రమంలో వృద్ధులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆతిథ్య స్వీకరించిన ఆశ్రమంలోని వృద్ధులు శ్రీతిక్ వేదన్ష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి మనసారా దీవించారు. ఈ సందర్భంగా శ్వేతా రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. కుమారుడు పుట్టినరోజున వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం చేయడం మాకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమృత వర్షిని నిర్వాహకులు శ్యామ్, బండం తిరుపతిరెడ్డి, గోనె అజయ్ రెడ్డి, బాసాని శ్రీ ప్రియ, సూరం వర్ణిత తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాల్సిందే

### ఆయనను మంత్రివర్గము నుండి బర్తరఫ్ చేయాలి

### లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం!

### మాకు దేవుడు అంబేద్కర్ మాత్రమే!

### రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే



గీసుగొండ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కేంద్ర హోం శాఖ మంత్రిగా కొనసాగుతూ పార్లమెంటు సాక్షిగా అదే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పేంతవరకు వదిలిపెట్టబోమని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే స్పష్టం చేశారు.గురువారం గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామంలో దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని లేని పక్షంలో దళిత,బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నూటికి 90 శాతంకు పైగా ఉన్న బహుజన సమాజానికి ముమ్మాటికి దేవుడు అంబేద్కర్ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, మాల మహానాడు నాయకులు కొమ్ము మల్లస్వామి, తుప్పరి నర్సయ్య,డిబీఎఫ్ నాయకులు మాదాసి కట్టమల్లు, జన్ను సాంబయ్య, కొమ్ము ఆనందం, మంద ఐలయ్య, బొట్ల ఆనందం, గుండాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నెక్కొండ డిసెంబర్ 26: నెక్కొండ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ స్వాతి రమేష్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై దంపతులిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట నెక్కొండ బిఆర్ఎస్ నాయకులు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లావుడ్య హరికిషన్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, రామాలయ కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం, సొసైటీ డైరెక్టర్ తేజావత్ గోపి నాయక్, బక్కి కుమారస్వామి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ తేజావత్ కిషన్, తేజావత్ జైపాల్, బానోత్ గోపి, తేజావత్ వెంకన్న, తేజావత్ ఫుల్ సింగ్, ఆంగోతు పాపయ్య, బానోతు రాము, మాజీ ఎంపిపి తేజావత్ వాలు నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## అల్లం బాలకిషోర్ రెడ్డి దంపతుల ఔదార్యం

### రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నమెంట్ కు రూ.5లక్షల విరాళం



గీసుగొండ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) వచ్చే నెల 8వ తేదీ నుండి 12 తేదీ వరకు గీసుగొండ హైస్కూల్ లో జరుగనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకు, మనుగొండ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త,సామాజిక సేవకులు అల్లం స్వప్న దేవి- బాల కిశోర్ రెడ్డి దంపతులు 5లక్షల రూపాయల బృహత్తర విరాళాన్ని ప్రకటించారు. అందుకుగాను 2లక్షల రూపాయల నగదును టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబుకు అందజేశారు.మిగతా అమౌంట్ తో టోర్నమెంట్ నిర్వహణ, క్రీడాకారులకు భోజనం తదితర అవసరాలకు సమకూరుస్తామని తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణ ఖర్చుల సహాయార్థం రూ5లక్షల బృహత్తర విరాళాన్ని ప్రకటించిన అల్లం స్వప్న దేవి-బాల కిశోర్ రెడ్డి దంపతులకు ఖోఖో అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,దౌడు రాజేష్,జనార్ధన్ పాల్గొన్నారు.

# కోట గుళ్ళ లో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు



గణపురం, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. మొదట గణపతి నందీశ్వరునికి అనంతరం భవాని మాతకు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.







# పాఖాలకు గోదావరి జలాలు

## గంగమ్మకు పసుపు కుంకుమతో స్వాగతం పలికిన రైతులు

## ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



నర్సంపేట, డిసెంబరు 26,మేజర్ న్యూస్ ( సూర్య): ఈ వేసంగి పంటకుగాను పూర్తి ఆయకట్టుకు నీరందించాలనే ఉద్దేశ్యం తో ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ చూపి పాఖాల సరస్సు కు గోదావరి జలాలు విడుదల చేయించారు. ఈరోజు పాఖాల సరస్సుకు చేరడంతో గంగమ్మ తల్లికి పుష్పాంజలి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మరియు రైతులు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డి.ఈ.రమేష్ బాబు, ఏ ఈ రమేష్, మండల నాయకుడు వీరమనేని సాగర్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, రంగాపురం గ్రామపార్టీ అధ్యక్షుడు పిండి కుమార్, ఐ బి సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: రామిళ్ళ కిరణ్



కాటారం, డిసెంబర్ 26, మేజర్ సూర్య న్యూస్: ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా కాటారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రత్తి పంట, ధాన్యం పంటలు వేసుకున్న రైతులు నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కాటారం బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన పత్తి, ధాన్యం పంటలు వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోనిఏ గ్రామాలలోఏ పంట నష్టపోయిందో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు పంటల వారిగా సర్వే చేసి, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వ్యవసాయానికి పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా విత్తనాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన రిత్యా ఎకరానికి రూ.25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు. రెండు లక్షలు రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులందరినీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పంట రక్షణకు కంచెలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వవద్దు

## ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్





శాయంపేట, డిసెంబర్ 26, ( సూర్య న్యూస్ ) : రైతులు తాము పండించిన పంటలను అడవి పందుల బెడద నుండి కాపాడుకోవడానికి పంట చుట్టూ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసి 11 కెవి విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ కనెక్షన్ చేస్తున్నారని, ఇది ప్రమాదకరమని కనెక్షన్ ఇవ్వవద్దని ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్ తెలిపారు. మండలంలోని గోవిందా పూర్ గ్రామంలో గురువారం 11 కేవీ విద్యుత్ వైర్లకు అక్రమ కనెక్షన్ వేసుకున్న వైర్లను గుర్తించి సిబ్బందితో వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులు పండించిన మక్కజొన్న పంటలను అడవి పందుల బెడద నుండి కాపాడుకోవడానికి పంట చుట్టూ ఇనుప తీగలతో కంచె ఏర్పాటు చేసి 11 కేవీ విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని, అడవి పందులు తాకగానే విద్యుత్ ప్రమాదంతో అవి మరణిస్తున్నాయని, వెంటనే విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో విద్యుత్ క్రమబద్ధీకరణకు వచ్చే విద్యుత్ సిబ్బంది కూడా ప్రమాదాల బారిన పడే సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి ఘటనలలో విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం ఉండదని హెచ్చరించారు. రైతులందరూ సహకరించి విద్యుత్ మెయిన్ వైర్ల నుండి అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ కోరారు.



# సర్వే సమాచారాన్ని ఆప్ లో నమోదు చేయండి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

## క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సర్వే తీరు పరిశీలన

కాజీపేట, డిసెంబర్ 26 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల కోసం నిర్వహిస్తున్న సర్వే సమాచారాన్ని ఆప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.నగర పరిధి లోని ఖాజీపేట సర్కిల్ 56 వ డివిజన్ మారుతి నగర్ లో కొనసాగుతున్న సర్వే తీరును కమిషనర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్దేశిత గడువులో సర్వేను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్వే తీరును డిప్యూటీ కమిషనర్లు ఆర్ ఓ లు ఆర్ ఐ లు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి వేగవంతం గా జరిగేలా చూడాలని తెలిపారు. వార్డు ఆఫీసర్ లు ఆర్ పి లు సర్వే నిర్వహించు క్రమంలో సంబంధిత డాక్యుమెంట్స్ ను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆప్ లో నమోదు చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, వార్డ్ ఆఫీసర్ జెట్టి రాజు జూనియర్ అసిస్టెంట్ స్వాతి ,ఆర్ పి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 30 ఫీట్స్ దారి లేదు-5 ఫీట్స్ సెట్ బ్యాక్ లేదు

## ఇంటి నిర్మాణానికి అనుమతులు లేవు.?

## అనుమతులు ఉంటే నిబంధనలు వర్తించవు?

## అయినా టౌన్ ప్లాన్ అధికారులకు చలనం లేదు

నర్సంపేట,డిసెంబరు 26, మేజర్ న్యూస్ (సూర్య): అభివృద్ధిలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీలో రోజు రోజుకి అనుమతులు లేకుండా నూతన గృహ నిర్మాణాలు జరగుతున్న నిబంధనలు పాటించకున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు కనిపించకపోవడం ఒక రకంగా వింతే.అనుమతులు లేని ఇంటి నిర్మాణాన్ని చేస్తున్న వారి పై ఎందుకు చర్యలు తీసుకోవడం జాప్యంతో ఉన్న ప్లానింగ్ ఏమిటో ఆ అధికారులే తెలియాలి.కొత్త నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశాము ఇంకా వాళ్ళు ఎలా నిర్మాణాలు చేసిన మీము పట్టించుకోము అన్నా చందగా ఉంది నర్సంపేట టౌన్ ప్లాన్ అధికారుల పనితీరు. అనుమతులు ఉంటే






స్థల హద్దు నుండి చుట్టూ 5 ఫీట్ గ్యాప్.అలాగే రోడ్డు ఉంటే రోడ్డు నుండి కూడా 15 ఫీట్ వదలి నిర్మాణము చేయ్యాలి అని నిబంధన చెప్పుతుంది. ఆ నిబంధన పాటించి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో చూసే సమయం మాత్రం అధికారులు లేకుండా పోయింది. అదే కోవలో నెక్కొండ రోడ్డు గ్రీన్ పార్క్ వెనకాల 30ఫీట్ రోడ్డు ఉండాలి. కానీ అక్కడ ఆ రోడ్డు లేదు అని ఆ వార్డు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఆ రోడ్డు లో నూతన నిర్మాణ జరగుతుంది.అక్కడ 30 ఫీట్ రోడ్ లేదు 15 ఫీట్ సడలింపు లేదు . నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణము జరగుతున్న అధికారులకు మాత్రము కనిపించడం లేదు. సామాన్యుడు నిర్మాణము జరిగితే క్షణాలలో అక్కడ వాలిపోయే అధికారులకు ఆ నిర్మాణము కనిపించకపోవడంలో ఉన్న మతలబు ఏమిటో. ఇప్పటికైనా అధికారులు అట్టి నిర్మాణంపై విచారణ చేసి అనుమతులకు , నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాన్ని ఆపాలని ఆ వార్డు ప్రజలు కోరుకుంటున్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు

### భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం సిపిఐ అనేక పోరాటాలు చేసింది

### జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్




రేగొండ,డిసెంబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): భారత కమ్యునిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్ పార్టీ వంద సంవత్సరాలను పురస్కరించుకొని జెండా ఎగుర వేశారు.తదనంతరం శాంతి కుమార్ మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ 26,డిసెంబర్ 1925లో కాన్పూర్ లో ఏర్పాటు చేయడం జరిగింది.దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సంపూర్ణ స్వతంత్ర ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది.కాన్పూర్ లో కమ్యూనిస్టుల పై బ్రిటిష్ వారు అనేక కేసులు పెట్టినా కూడా వాటిని ఎదిరించి స్వతంత్ర ఉద్యమంలో లక్షలాదిమంది పాల్గొన్నారు.అనంతరం కూడా కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రాంతాలలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక




పోరాటాలు నిర్వహించి పేద ప్రజల అండగా కమ్యూనిస్టు పార్టీ నిలిచింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూ నిస్టులు రక్తాన్ని చిందించి, ప్రాణా లర్పించి లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచడం జరిగింది.భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నేటికీ పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చే స్తూనే ఉందని తెలియజేశారు.ఈ కార్య క్ర మంలో రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, అన్నారపు రాజేందర్ ,చిగురుమామిడి మోహన్,కుడారి భవాని,సాధు సారంగపాణి,పరిస రాజ య్య, తీగ సారంగం,కాసర్ల శ్రీనివాస్, పెద్దపెల్లి రమేష్ , చెక్క కుమారస్వామి ,ఎండి చాందిని,కర్రు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి భూమి పూజ

### పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

ములుగు రూరల్ , డిసెంబర్ 26 ( మేజర్ న్యూస్ సూర్య ) : విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యదైవం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి ములుగులో భూమిపూజ నిర్వహించారు. గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న ఆధ్వర్యంలో నూతన పోలీస్ స్టేషన్ సమీపంలో ఆలయ నిర్మాణ పనులకు అంకురార్పణ జరిగింది. కాల జ్ఞానిగా పేరుగాంచిన వీరబ్రహ్మేంద్రునికి ఆలయాన్ని నిర్మించేందుకు జిల్లాలోని ప్రజలందరూ సహకరించాలని రాజన్న కోరారు. భూమిపూజా కార్యక్రమంలో వేదపండుతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణులు జంటలుగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని, ప్రతీ ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని రాజన్న పిలుపునిచ్చారు. ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్వోజు మహేష్, కడివెండి వీరాచారి, కాగితపు శ్రీనివాస్, రేసోజు శ్రీధర్, జ్ఞానేశ్వర్, రాపాక రమేష్, శ్రీలమంతుల నర్సింహాచారి, మొగులోజు రమేష్, కందోజు భవన్నారాయణ, రుద్రోజు ఆనంద్, వంశీ, రమేష్, ఎల్కతుర్తి శ్రీహరి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ కాంట్రాక్టు ఉపాధ్యాయుల దీక్షకు హాజరై సంఘీభావం తెలిపిన మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్

ఏటూరునాగారం డిసెంబర్ 26మేజర్ న్యూస్ సూర్య: ఐటీడీఏ ఎటునాగారం కేంద్రంగా చేస్తున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెను ఉద్దేశించి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మా టిఆర్ఎస్ ప్రభుత్వంలో దివంగత మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అజ్మీర చందూలాల్ మరియు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గిరిజన సంక్షేమ శాఖ లో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా విధులు నిర్వహిస్తున్న 2000 మంది సిఆర్టి లకు నెల నెల జీతాలు వచ్చే విధంగా చేశాము వీరికి 2014లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6000 రూపాయలు ఉన్న జీతాన్ని 14 వేల రూపాయలు పెంచటం జరిగింది మరియు 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యవతి రాథోడ్ మంత్రివర్యులుగా ఉండగా 14000 జీతాన్ని 22 వేలకు పెంచడం జరిగింది.ఆ తర్వాత మరియు 22,000 ఉన్న జీతాన్ని 29 వేల రూపాయల వరకు జీతాలు పెంచడం జరిగింది అదేవిధంగా కోవిడ్ పిరియడ్లో కూడా శాలరీస్ ఇవ్వడం జరిగింది, 12 నెలల వేతనం కూడా ఇప్పించడం జరిగింది.

మరియు ప్రతి విద్యా సంవత్సరం జూన్ 12వ తారీకు రోజున్నే రాష్ట్రంలో ఉన్నటువంటి 2000 మంది సిఆర్టి ఉపాధ్యాయులను ఒకేసారి రెన్యువల్ చేస్తూ పాఠశాలలకు జరిగింది. ఇది వాస్తవంగా కాదా 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన ఓట్లతో గెలిసి ఒక కీలకమైన పంచాయితీరాజ్ శాఖలో మంత్రిగా కొనసాగుతున్న సీతక్క వారి శాఖలో పనిచేస్తున్న 92000 అంది కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక జీ.వో తీసుకొని వచ్చి వారికి నెలనెలా జీతాలు ఇస్తున్నారు మరి మీకు ఓట్లు వేసిన గిరిజన ఉపాధ్యాయుల కుటుంబాలు ఏమి పాపం చేశారు మీరే సమాధానం చెప్పాలి ఈ వేదిక నుండి ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని టి ఆర్.ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము .గత 20 సంవత్సరాలు గా గిరిజన సంక్షేమ




శాఖ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి. మినిమం టైం స్కేలు (ఎంటిఎస్) ఇవ్వాలి. ప్రతి నెల ఒకటవ తారీఖు జీతాలు ఇవ్వాలి. మహిళా సి ఆర్ టి ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి. రాష్ట్రంలోని 2102 మంది సి ఆర్ టి లకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ లేనిపక్షంలో మా పార్టీ సి ఆర్ టి ల తరపున గౌరవ శ్రీ హరీష్ రావు గత అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది అంతేకాకుండా ప్రత్యక్షంగా వారితో కలిసి ఉద్యమం చేయడానికి వెనకాడే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.అని గోవింద్ నాయక్ అన్నారు.2

# వెంకటేశ్వర స్వామి దేవాలయంపై రాజకీయాలొద్దు

**అసంపూర్తిగా ఉన్న ఆలయం పై రాద్ధాంతం చేస్తున్నారు**


**దేవాలయం మా ఒక్కరిది కాదు ప్రజలందరిది**

**నిర్మాణం పూర్తి చేసి టీటీడీ లేదా ఎండోమెంట్ కు మేమే అప్పగిస్తాం**

**మేము భక్తునిగా భగవంతుడి సేవకులం మాత్రమే**

**ప్రభుత్వం, జిల్లా మంత్రులు ఆలోచించాలి**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: వెంకటేశ్వర స్వామి దేవాలయంపై రాజకీయాలొద్దని అసంపూర్తిగా ఉన్న ఆలయం పై రాద్ధాంతం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి, మంజూరు నగర్ లో లోక కళ్యాణం కొసం, భక్తుల దర్శనార్థం సంవత్సర కాలంలోనే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి, మూల విరాట్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రతిష్టించుకున్నామనీఈ సంవత్సర కాలంలో తిరుమల తిరుపతి లో స్వామి




వారికి జరుగుతున్న కైంకార్యాలను ఏ లోటూ లేకుండా ప్రతి రోజూ నిర్వహిస్తున్నామని అన్నారు మనం ఈ రోజు ఉన్న ఈ ప్రాంగణం ఎంతో చరిత్రను సంతరించుకోనుందనిఈ ఆలయంలో రాజ గోపురం, ఉత్తర ద్వారం, యాగశాల,చుట్టూ ప్రహరీ గోడ, పాకశాల నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే కొంత మెటీరియల్ కూడా వచ్చిందనివేరే ఆలయం దగ్గర నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడి ఆలయ నిర్మాణ శిల్పులు అక్కడి వెళ్ళడం జరిగిందని ఈ సందర్భంగా గండ్ర వివరించారు.మళ్ళీ సంక్రాంతి వరకు ఇక్కడ మిగిలిన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు కొంచెం సమయం పడుతుందని ఈ ఆలయాన్ని ఎండోమెంట్ కు అప్పగించాలని స్థానిక శాసనసభ్యులు సదరు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసిందని ఆలయానికి సంబంధించి కొన్ని పనులు జరుగుతున్ననేపథ్యంలో పనులు పూర్తయిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఆలయ నిర్వహణ బాధ్యతలు అప్పగించే ఆలోచన ఉందని అన్నారు.ఒకవేల కుదరకపోతే ఎండోమెంట్ కే అప్పగిస్తామన్నారు. ఆలయానికి సంబంధించిన కొన్ని పనులు మాత్రం పూర్తి కావాలన్నారు.అదేవిధంగా అధికారమనేది శాశ్వతం కాదని దేవుని ఆశీర్వాదం, ప్రజల నిర్ణయం మేరకు ఉంటుందన్నారు.ఆలయాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించామన్నారు ఇప్పటికైనా ఆలయం పూర్తి అయ్యేంత వరకు కొంత సమయం ఇవ్వాలని గుడికి సంబంధించి తన వ్యవహార శైలి ఈ విధంగానే కొనసాగిస్తామని అనుకుంటే వారి విచక్షణకు వదిలేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం జిల్లా మంత్రులు ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్ట్ పార్టీ( సిపిఐ ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరుంచుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద పార్టీ జెండాను మండల కార్యదర్శి సముద్రాల రాజు గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ పేదప్రజల పక్షపాతి అని అన్నారు. కార్మిక కర్షక వర్గాలకు అండగా నిలబడి ఎన్నో పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని దున్నేవాడిదే భూమి అని భూపోరాటలు నిర్వాంచిన పార్టీ అని అటు దేశ స్వతంత్ర ఉద్యమంలో ఎందరో యుద్ధ వీరుల్ని ఈ దేశానికి అందించిన ఘనత సిపిఐ సొంతమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని భూస్వాములకు వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి కొట్లాడడం జరిగిందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సైతం ప్రధాన భూమిక వహించి రాష్ట్ర అవతరణ లో కీలక పాత్ర పోషించిన పార్టీ నేటితో 99 వసంతాలు పూర్తి చేసుకొని శత జయంతిలోకి అడుగుపెడుతున్నామని రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ యునస్, మండల కమిటీ సభ్యులు జీడీ ఆశీర్వాదం, తోట రమేష్, పొన్న సాయిలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డా ఏ అప్పయ్య సందర్శించి తనిఖీలు నిర్వహించారు.హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వయోవృద్ధుల కోసం నిర్వహిస్తున్న సేవలను పరిశీలించి స్వయంగా వారికి పరీక్షలు నిర్వహించడం జరిగింది.తదుపరి ల్యాబ్, ఫార్మసీ, ను పరిశీలించడం జరిగినది. అక్కడికి వచ్చిన పేషెంట్స్ తో మాట్లాడి సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకొన్నారు.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైద్య సౌకర్యాలను వినియోగిం చుకోవాలని , అక్కంపేట ,పెద్దాపూర్ పల్లె దవాఖానాల్లో డాక్టర్లు అందుబాటులో ఉన్నారని , ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్ లో మహిళలకు 8 రకమైనటువంటి వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి సమాజ సేవ శిక్ష

వరంగల్ లీగల్ డిసెంబర్ 26:మేజర్ న్యూస్ (సూర్య) మద్యం సేవించి వాహనాన్ని నడిపిన అశోక్ భాహే,నల్లబోయిన రాజు,శీలం జాలర్, మునిగడప నాగరాజు భానోత్ జుమ్మిలాల్ లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి గురువారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## అప్పుల బాధతో వివాహిత ఆత్మహత్య



గీసుగొండ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) డ్వాక్రా గ్రూపులో తీసుకున్న రుణాలు,చిట్టి డబ్బులు సకాలంలో చెల్లించక మనస్థాపానికి గురై వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొమ్మాల గ్రామంలో చోటు చేసుకుంది.మృతురాలి అక్క గాదం హైమ తెలిపిన వివరాల ప్రకారం గజ్జిమేకల కేత(35 సం),భర్త నాగరాజు బతుకుదెరువు కోసం కుటుంబంతో అశోక్ నగర్ గ్రామం నుండి కొమ్మాల గ్రామం గీసుగొండ మండలంలో నివసిస్తున్నారు,ఆమె భర్త నాగరాజు హమాలీ పని చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత నాలుగు సంవత్సరాల క్రితం వివిధ బ్యాంకుల నుండి మహిళా,డ్వాక్రా సంఘాల నుండి అప్పులు తీసుకొని ఇల్లు కట్టుకున్నారు,ఆమె భర్త హామాలి పని చేస్తూ సంపాదించే డబ్బులతో ఇల్లు గడవక బ్యాంకు లోన్ ,చిట్టి డబ్బులు కట్టలేక బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో 24వ తేదీన మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా వెంటనే కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ 25వ తేదీన సాయంత్రం 6:40 నిమిషాలకు చనిపోయిందని మృతురాలి సోదరి గాదం హైమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.మృతురాలికి కూతురు కుమారుడు ఉన్నారు.

# ప్రజల కోసం కొట్లాడే ఏకైక జెండా ఎర్రజెండా

**- కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ 100 సంవత్సరాలు**

**- 100 సంవత్సరాల వ్యవధిలో ఎన్నో ప్రజా పోరాటాలు చేసిన సీపీఐ**

**- కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే కంచుకోటలు**

**- పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల కోసం కొట్లాడే పార్టీ సీపీఐ**

**సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు**



కమలాపూర్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : పదవులు ఉన్నా లేకున్నా అనునిత్యం పేద ప్రజల సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని సీపీఐ మండల కార్యదర్శి నకిర్త ఓదేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నకిర్త ఓదేలు సీపీఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఎం ఎన్ రాయ్, ఎవెలిన్ రాయ్, అబాని ముఖర్జీ, రోసా ఫిటింగోవ్, మహమ్మద్ అలీ, మహమ్మద్ షఫీక్ ఆధ్వర్యంలో దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడిందన్నారు. నాటి స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ పాలకులకు ముచ్చెమటలు పట్టించిన ఘనత సీపీఐ పార్టీదే నని అన్నారు. నాటి స్వతంత్ర ఉద్యమంలో అనేక మంది కమ్యూనిస్టులు నేలకొరిగారన్నారు. పేదవారికి అండగా కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ, ఉపాధ్యాయ, రచయిత, కళలు, కళా రంగం, శాస్త్ర సాంకేతిక రంగాలు, పత్రికా మీడియా రంగాలు, ఏర్పాటుచేసి దేశ అభివృద్ధిలో సీపీఐ పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఈ దేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే కమ్యూనిస్టులు అందించిన ప్రజా చైతన్యమే నని చెప్పక తప్పదు అన్నారు. ఎన్నటికైనా సమసమాజ స్థాపన సోషలిజం ఈ దేశంలో అమలు కోసం సీపీఐ కొట్లాడుతుందని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడిదారీ సామ్రాజ్యంలో కమ్యూనిస్టులకు ఒడిదుడుకులు, అవంతరాలు ఎదురైన అంతిమ ఫలితం సోషలిజమే ప్రజలకు ప్రత్యామ్నాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, బి కే యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోలే మహేందర్, సిపిఐ కి మండల సీనియర్ నాయకులు జయప్రద, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉప రాష్ట్రపతి తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి డిసెంబర్26 మేజర్ న్యూస్ (సూర్య): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవ లక్ష్మణ్ లు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ ను గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతివనంలో బస చేసిన ఉప రాష్ట్రపతిని వారు కలిసి సమావేశమయ్యారు. అనంతరం ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ దంపతులతో కలిసి మాజీ ఎంపీ టీ.జీ.వెంకటేష్ కుమారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి భరత్-శిల్పల కూతురు ఆర్య పణ్య పెళ్లి బొమ్మిడాల రాజా-రమాదేవిల కుమారుడు వెంకటశ్రీ నళిన్ తో గురువారం శంషాబాద్ జీఎంఆర్ ఏరేనాలో ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తన ధర్మపత్ని సుధేష్ ధనఖర్ తో కలిసి హాజరయ్యారు.వారితో కలిసి ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్,భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల దీక్షకు మద్దతు పలికిన

## బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు భీమనాదుని సత్యనారాయణ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారంతో 17రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18





ఏళ్లుగా రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వదిలి న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హక్కులు కల్పించాలన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం జరిగేంత వరకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి చాంద్ పాషా, తోకల వేణు, మహిళ అధ్యక్షురాలు చల్ల సునీత, జిల్లా భాద్యులు మహేందర్, చంద్రకళ, మల్లికార్జున్, శ్రీనివాస్, కనకలక్ష్మి, రాజ్ కుమార్, స్వప్న, మనోరమ, మహేశ్వరీ, లావణ్య, నరేష్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సెంచరీ లోకి అడుగుపెట్టిన సిపిఐ పార్టీ**

**పోరాటపటిమ కలిగిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ**

**జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**



శాయంపేట, డిసెంబర్ 26, ( సూర్య న్యూస్) : భారతదేశ చరిత్రలో 99 సంవత్సరాలు ముగించుకొని 100వ సంవత్సరంలోకి ప్రవేశించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) అని, ఎన్నో పోరాటాల, త్యాగాల మహోత్సవ చరిత్ర కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక సిపిఐ పార్టీ అని హనుమకొండ జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో 99 వ ఆవిర్భావ దినోత్సవాలను సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిపిఐ పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ వసంతంలోకి అడుగుపెట్టిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26 న స్థాపించబడిందని, నాటి నుండి నేటి వరకు మార్క్సిజం, లెనినిజం సిద్ధాంత పునాదులపై పేద మధ్యతరగతి ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నెన్నో సమరాలు, త్యాగాలు, ప్రజా పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్న పార్టీ అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) నిర్వహించిన పాత్ర అజరామమని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, మిట్టి చాకిరి విముక్తి కోసం, సిపిఐ తెలంగాణ రైతాంగ పోరాటం నిర్వహించి 4500 మంది సిపిఐ కార్యకర్తలు రక్త తర్పణం చేసి తమప్రాణాలను తృణప్రాయంగా అర్పించి 3000 గ్రామాలలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ దని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణలో దేశవ్యాప్తంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన జాతీయ పార్టీ సిపిఐ అని అన్నారు. బ్యాంకులను జాతీయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది ప్రభుత్వ సంస్థల ఏర్పాటులో అగ్రగామిగా నిలిచిందని, ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాసం గృహాలు, చదువుకు తగ్గ ఉపాధి కల్పన, కార్మిక భద్రత కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలిపారు. కార్మికుల సమస్యలు తీరాలంటే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని అన్నారు. సమస్యల సాధన కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు గుంటి రాజేందర్, వొల్లాల రమేష్, ఎండి అంకుశావళి, పుట్ట కళావతి, భోగి రమాదేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

## వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి

### అట్టహాసంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం

### ప్రెస్ క్లబ్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లు హాజరైనారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా సమాజంలో జరుగుతున్న లోటు పాట్లను సరిదిద్దేందుకు నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అన్ని రంగాలతో పాటుగా మీడియాలో కూడా ఒక్కోసారి వింత పోకడలు చూస్తున్నామని తెలిపారు. అలాంటి వాటిని సరిదిద్దుకుంటూ ముందుకెళ్లడమే ప్రస్తుతం మన ముందున్న కర్తవ్యం అన్నారు. తాను 30 ఏళ్లుగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే అందుకు జర్నలిస్టుల సహకారం సంపూర్ణంగా ఉండటమే కారణమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ తాను మేయర్ గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రకాష్ రెడ్డి పేటలో ఇందిరమ్మ కాలనీ పేరిట ఒక కాలనీని ఏర్పాటు చేసి అందులో ఆ రోజుకు వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులందరికీ బీపీఎల్ కింద ఇంటి స్థలాన్ని అందించామని తెలిపారు. అందులో ఇప్పుడు చాలామంది ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారని అది చూసి చాలా సంతోషిస్తున్నానని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివద్ధి పనులు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. క్లబ్బు ప్రహరీ గోడకు 10 లక్షల రూపాయలు కేటాయించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి, కతజ్ఞతలు తెలిపారు. కాజీపేట మీడియా పాయింటుకు సొంత భవన నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి సాయం అందించాలని కోరారు. జర్నలిస్టుల చిరకాల కోరిక సొంతింటి స్థలం అందించేందుకు కషి చేయాలని ఎమ్మెల్యే నాయినికి విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ కు బొడ్రాయి లాంటివాడని తమకు ఏ సమస్య వచ్చినా ఎంఎల్ఏ తలుపు తడుతామన్నారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కషి చేస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు



గుర్తు చేశారు. స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు హైలెట్గా నిలిచాయి. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే ఐ జే యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, టియుడబ్ల్యూజె హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ.ఆర్.లెనిన్, టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క




దయాసాగర్, టియుడబ్ల్యూజె ఐజ యు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మెండ్ రవీందర్, కార్యదర్శి ఉమేందర్, ఐజేయు యూనియన్ రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.వి. మదన్ మోహన్, పిన్నా శివకుమార్, కేశ మూర్తి, ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్లు గోకారం శ్యామ్, బొడిగె శ్రీను, కోడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు సంపేట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎం.డి.నయీం పాషా, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, డాక్టర్ నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బాలవారి విజయ్ రాజ్, సీనియర్ జర్నలిస్టులు సంగోజు రవి, కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, గుంటి విద్యాసాగర్, ముగ్ధం, కొండం రవీందర్ రెడ్డి, మ్యాడం రజినీకుమార్, పొగాకుల అశోక్, పెద్దీష్, కష్ణమోహన్, ప్రశాంత్, వెంకటరత్నం, రంజిత్, డెస్క్ జర్నలిస్ట్ నేతలు వర్దెల్లి లింగయ్య, సోమనర్సయ్య, మైదం సుధాకర్,జర్నలిస్టులు చెరుకు వేణుప్రసాద్, పబ్బు సతీష్, వేణు, తిరుపతి, తోట తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.








## క్రీడల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు

# సీఎం కప్ తీసుకరావాలి




**పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ**

**ధ్యాన్ చందు హాకీ క్లబ్ టీమ్ కు శుభాకాంక్షలు తెలిపిన సోదా**

పరకాల, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య, క్రీడల్లో ప్రతి భ కనబర్చి హనుమకొండ జిల్లాకు సీఎం కప్ తీసుక రావాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి హాకి టోర్నమెంట్ కు పరకాల పట్టణానికి చెందిన ధ్యాన్ చందు హాకి క్లబ్ కు చెందిన ఏడుగురు హాకి క్రీడకారులు ఎంపికైన్నారు. ఈనెల 27, 28, 29 తేదిలో హైదరాబాద్ లోని గచ్చి బౌలి స్టేడియంలో రాష్ట్ర స్థాయి సీఎం హాకీ హాకీ టోర్నమెంట్ లో వారు ఆడనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పరకాల మున్సిపల్ చైర్ప్ పర్సన్ , హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సోదా రామకృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోదా వారిని అభినందిస్తూ క్రీడల్లో ప్రతిభ కనబర్చి జిల్లా కు సీఎం కప్ తీసుక రావాలన్నారు. క్రీడకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో హాకీ క్రీడకారులు బొజ్జం రాకేష్, నరేష్, నాగార్జున ,రత్నాకర్ , క్రాంతి , నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## పోగొట్టుకున్న మొబైల్ ను అప్పగించిన పోలీసులు



మహాదేవపూర్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన చేనపూరి.మహేష్ డిగ్రీ స్టూడెంట్ తనకు చెందిన ఒప్పో కంపెనీ ఎఫ్23 మోడల్ మొబైల్ ఫోను పోగొట్టుకోగా గురువారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చారు.పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అతని మొబైల్ ఫోను గుర్తించి ఎస్సై కే.పవన్ కుమార్ అప్పగించారు. మొబైల్ ఫోను ను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్ ను ఎస్సై అభినందించారు.

## ఆదివాసీ తోటి (బిర్దు-గోండు) సేవా సంఘం జిల్లా కమిటీకి ఘన సన్మానం

గీసుగొండ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల ఎన్నికైన ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి సేవా సంఘం నూతన కమిటీని రాష్ట్ర స్థాయి ఆదివాసీ తోటి(బిర్దు-గోండు) సంఘం నాయకులు ఆత్రం కమలమనోహర్ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ,జగిత్యాల జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ కమిటీ మెంబర్ కుర్సెంగ వేణు ఆధ్వర్యంలో ఆదివాసీ ఆత్మీయ కండువాలతో కమిటీ సభ్యులందరినీ సత్కరించి దశ దిశ నిర్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తోటి సంఘం నాయకులు షెడ్మాకి. బిక్షపతి,ఆత్రం శోభన్ పాల్గొన్నారు.సన్మానింపబడిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి(బిర్దు-గోండు) సేవా సంఘం అధ్యక్షులు గుర్రం రఘు,ప్రధాన కార్యదర్శి గుర్రం మధు,ఉపాధ్యక్షులు సోమ.వెంకటస్వామి, గౌరవ సలహాదారులు గెడెం రవీందర్,సోమ సాంబయ్య(బిసిపి),గౌరవ అధ్యక్షులు సోమ సాంబయ్య (టీచర్),సహాయ కార్యదర్శులు షెడ్మాకి సదానందం,కోశాధికారి ఆకుల యాదగిరి,ప్రచార కార్యదర్శి సోయం శరత్ బాబు,కార్యవర్గ సభ్యులు గెడెం కార్తీక్, ఆకుల కుమారస్వామి ఉన్నారు .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నెక్కొండ డిసెంబర్ 26:నెక్కొండ మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన పోతర్ల అనిత-వీరభద్రు దంపతుల కూతురు కవిత-గణేష్ ల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూఈఈయూ జెన్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మల్లయ్య



గణపురం రూరల్, డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న చిలివేరు మల్లయ్య టిఎస్ యూఈఈయూ జెన్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక య్యారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా కె. కిరణ్ లను ఏన్నుకున్నాట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వరరావు తెలిపారు. కె టి పి పి లో పనిచేస్తున్న ఈ ఇద్దరు ఉద్యోగులను వారి సేవలను గుర్తించి కె టి పి పి నుండి రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెన్ కో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కె టి పి పి ఉద్యోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామన్నారు. కె టి పి పి తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెన్కో ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామని వారి హక్కులు సాధించుకునే వరకు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. కె టి పి పి నుండి ఇద్దరికీ రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## దశదినకర్మలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు



కాటారం, డిసెంబర్ 26,మేజర్ సూర్య న్యూస్ : మలహార్ రావు మండలం పెద్దతుండ్ల గ్రామంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ చెందిన యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు. మలహార్ మండలం పెద్దతూండ్ల జక్కుల వెంకటస్వామి యాదవ్ తల్లీ జక్కుల బతుకమ్మ పదకొండవ రోజు దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదండ్ల రామన్న యాదవ్ యాదవ సంఘము కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు కొడారి చిన్న మల్లయ్య యాదవ్, గాధనావేనా రాజీర్ యాదవ్, జాగారి రాజయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# ఆలయ భూమి కౌలుదారుడి కౌలు రద్దు చేసి జరిమానా విధింపు



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) డిసెంబర్26,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ శ్రీశ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయానికి చెందిన సుమారు 206 ఎకరాల భూమి కలదు. అందులో 361 సర్వే నెంబర్లో గల 1 ఎకరం భూమిని తాటికొండ గ్రామస్తుడు మోడం రాజు కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నాడు. అందులో నుండి కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తరలిస్తు పట్టబడడం జరిగిందని ఈ విషయంపై కౌలుదారుడికి కౌలు రద్దుచేసి జరిమానా విధించడం జరిగిందని ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. బుధవారం ఆలయ ఈవో, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు ఇల్లందుల యాదగిరి, రామడుగు బుచ్చి కొమురయ్య, తాళ్ల పెళ్లి బుచ్చయ్య, భీమగోని మొగిలి, కొత్తపెళ్లి యాకరాజు, తాళ్ల పెళ్లి శివకుమార్ తదితరులు తనిఖీ చేయగా ఆలయ భూమిలో అక్రమంగా మట్టి తరలిస్తు న్నారని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ నల్గొండ భాస్కర్ మౌఖిక ఆదేశాల మేరకు కౌలుదారుడి భూమి కౌలు రద్దు చేస్తూ, జరిమాణ విధించడం జరిగిందన్నారు.

గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూమిలో కౌలు దారులు అనుమతి లేకుండా ఎటువంటి కార్యకలాపాలు చేపట్టరాదని అక్రమంగా భూమిలో నుంచి మట్టి తరలిస్తే దేవాదాయ ధర్మాదాయ చట్టం 30/1987 ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.ఈ విషయాన్ని కౌలుదారులు గమనించాలని తెలియజేశారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కొరకు శ్రీవారికి మొక్కులు

**ఉపాధ్యాయుల సమస్యల పై అలుపెరగని పోరాటం చేస్తున్న శ్రీపాల్ రెడ్డి విజయం సాధించాలి**

**పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సధాకర్,మధుకర్ రెడ్డి**

రేగొండ,డిసెంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలవాలని కలియుగ దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించి మొక్కులు చెల్లించినట్లు పిఆర్టియుటిఎస్ రేగొండ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుస్ససధాకర్, కొమిరెడ్డి మధుకర్ రెడ్డిలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో విజయం సాధించాలని,ఉపాధ్యాయుల పక్షాన చట్టసభలో మాట్లాడాలని వారు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న శ్రీపాల్ రెడ్డి గెలిచేలా దైవ సన్నిధిలో మొక్కులు చెల్లించారని, తలనీలాలను కూడా సమర్పించుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ పిఆర్టియు మండల అధ్యక్షులు బిల్లా రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# మతరాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి

**- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్**

**- ములుగులో ర్యాలీ**

ములుగు రూరల్, (డిసెంబర్ 26 ( మేజర్ న్యూస్ సూర్య) : దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, మత రాజకీయాలకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు ప్రతీ ఒక్కరూ సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. సీపీఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ములుగులో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. వందేళ్ల సీపీఐ చరిత్రలో పోరాటాలు చేసిందని, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. 1925లో ప్రారంభమైన పార్టీ నేతలు స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు భాగస్వాములయ్యారన్నారు. ఎంతోమంది త్యాగాలు చేశారని, అధికారంలో లేకున్న పదవులు లేకున్నా ప్రజల కోసం ఉద్యమాలు చేశామన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ,







ఉపాధ్యాయ, శాస్త్ర సాంకేతిక రంగాల తరపున ప్రజా సంక్షేమం కోసం కృషి జరిగిందని రవీందర్ పేర్కొన్నారు. మార్క్సిజం మూల సూత్రాలతో ఎప్పటికైనా సమసమాజం స్థాపన, భారత్ లో సోషలిజం అమలుకోసం సీపీఐ కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వందేళ్ల చరిత్రలో త్యాగధనులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.అమ్జద్ పాషా, మండల కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, వడి సారయ్య, బండారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు కొక్కుల రాజేందర్, తనుగుల రాజు, దాసరి సరోజన, జనగాం రజిత, లావుడ్య రామన్న, మర్రి స్వామి, రవి, తోట సంపత్, రొంటాల రమేష్, ఇనుముల భిక్షపతి, రఘు, పైడి, జక్కుల రాజు, దురిశెట్టి కిష్టయ్య, వడి సంపత్, నాగరాజు, మొగిలి శంకర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ పోలీసు స్టేషన్‌ను డి.ఎస్.పి ఆకస్మిక తనిఖీ



## ఫిర్యాదుదారులకు త్వరగా న్యాయం చేకూర్చాలి జిల్లా డిఎస్పి సంపత్ రావు

రేగొండ,డిసెంబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి జిల్లా డిఎస్పీ సంపత్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని ఆయుధాలని పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సంపత్ రావు మాట్లాడుతూ.. స్టేషన్ సిబ్బంది ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులకు త్వరగా ప్రతిస్పందించి బాధితులకు న్యాయం చేకూర్చాలన్నారు. నిందితుల పట్ల ఎలాంటి కనికరం చూపకుండా త్వరగా వారికి శిక్ష పడేలా చూడాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ మల్లేష్ ,రేగొండ ఎస్సై సందీప్ కుమార్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.








## వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని వారి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడ టంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## రేప్ కేసులో ఒకరి అరెస్ట్



మహదేవపూర్ (పలిమెల) డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: రేప్ కేసులో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన నిందితుడు రాజం సమ్మయ్య (45) వృత్తి డ్రైవర్ ను అరెస్టు చేసి భూపాలపల్లి కోర్టు లో ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్ కి తరలించినట్టు సీఐ రామచందర్ రావు పేర్కొన్నారు. బాధితురాలు ఈనెల 23న పలిమెల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు రాజం సమ్మయ్యను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలిమెల ఎస్సై తమాషా రెడ్డి , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మహా పడిపూజకు రూ.50వేల విరాళం



గీసుగొండ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) వచ్చే నెల1వ తేదీన మనుగొండ గ్రామంలోని శివాలయం లో నిర్వహించే మహా పడిపూజ ఉత్స వానికి సమాజ సేవకులు అల్లం స్వప్న దేవి- బాలకిషోర్ రెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్య క్రమానికి 50వేల రూపాయల విరాళా న్ని ప్రకటించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అల్లం మర్రి రెడ్డి 50వేల రూపాయల విరాళాన్ని అందచేశారు.

## అనారోగ్యంతో ఐటిడిఏ ఉద్యోగి మృతి



తాడ్వాయి డిసెంబర్ 26మేజర్ న్యూస్ సూర్య: అనారోగ్యంతో ఏటూర్ నాగారం ఐటిడిఏ ఉద్యోగి మృతి ఏటూర్ నాగారం ఐటీడీఏ లో ఎస్ డి సి అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన మోకాళ్ళ లక్ష్మి(60) గురువా రం ఉదయం మృతి చెందారు. మోకాళ్ల లక్ష్మి బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో, ఉద్యోగులతో మంచి మమకారంతో ఉండేది. అనారోగ్యంతో మృతి చెందడంతో మండలం శోకసముద్రంగా మారింది. మోకాళ్ళ లక్ష్మి రిటైర్మెంట్ ఇంకా మూడు నెలలే ఉంది. అటెండర్ మోకాళ్ళ లక్ష్మి మృతి పట్ల ఐటిడిఏ ఉద్యోగులు,ఆదివాసి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు సంతాపం చేశారు తెలియజేశారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ను అరెస్టు ను ఖండించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి డిసెంబర్ 26(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని దీనిని ఖండిస్తున్నానని కేవలం కక్ష పూరిత రాజకీయమేనని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు గురువారం మాసబ్ ట్యాంక్ పోలీస్ లో ఎర్రోళ్ల శ్రీనివాస్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకుఅండగాఉంటున్నందుకు అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని వారు అన్నారు కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు వెంటనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ను వెంటనే విడుదల చేయాలనీ ఈప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని వారు తెలిపారు.



# వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డి.ఎస్.పి రవీందర్

## గ్రామాలను తరచుగా విపిఓలు సందర్శించాలి
## ప్రతి ధరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడాలి



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు పోలీసులు ఎల్లవేళలా అందు బాటులో ఉండి నిజాయి తీగా విధులు నిర్వహిం చాలని ములుగు డిఎస్పీ ఎన్.రవీందర్ అన్నారు. గురువారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ రవీందర్ తనిఖీ చేశారు. రిసెప్షన్ వర్టికల్ లో పిటిషన్ మేనేజ్మెంట్ ను డాటా ఎలా ఎంట్రీ చేస్తున్నారని అడిగి తెలుసుకుని ఆన్ లైన్ లో పరిశీలించారు.ఈ సందర్భంగా ములు గు డిఎస్పీ రవీందర్ మాట్లాడు తూ. పోలీస్ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. స్టేషన్ లో నమోదవుతున్న కేసుల గురించి,కేసుల పనితీరును పరిశీలించారు. దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్/బ్లూ కోలట్స్ సిబ్బంది తరచుగా కేడీలు డీసీలు సస్పెక్టులపై నిఘా ఉంచాలన్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఎన్ఫోర్స్ మెంట్ విధులు నిర్వహించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకొని నిఘా ఉంచాలని అన్నారు.పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని, పోలీస్ స్టేషన్ లో ఉన్న రికారడ్స్ ను,ఫైల్స్ ను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్







చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్టప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలను సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండై సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేడీలు/ డిసీలు/ సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించద్దని అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతి రోజు నిర్వహించాలని ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగు పరుచుకోవాలని అక్రమ ఇసుక,పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.



# రామప్పను సందర్శించిన బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 26మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని గురువారం బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ ఎన్.విజయలక్ష్మి సందర్శించారు.ఈ సందర్భంగా వారికి రామప్ప దేవాలయ అర్చకులు స్వాగతం పలికి రామప్ప రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రామప్ప దేవాలయ శిల్పకళా సంపద,ఆలయ విశిష్టత గురించి రామప్ప గైడ్ విజయ్ వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రామప్ప దేవాలయ శిల్పకళా సంపద అద్భుతంగా ఉందన్నారు.



# ఘనంగా రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

## పాల్గొన్న శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ



రేగొండ,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టెం కోటి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధన చారి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తోటి విలేకరులు, జిల్లా,మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేపించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టేం కోటికి పార్టీలకతీతంగా జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన నాయకులు, శ్రేయోభిలాషులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్ ప్రతాపని వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయంతోహమలీలకు టవల్స్ టీషర్ట్స్ పంపిణీ

**లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో**

**లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో**



తొర్రూర్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన పి జెడ్ సి లయన్ ప్రతాపని వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారం చే స్థానిక లయన్స్ భవనంలో తొర్రూర్ లో పనిచేస్తున్న హమాలీలకు టవల్స్ మరియు టీషర్ట్స్ ను పంపిణీచేసినారు.ముఖ్యఅతిథిలు గా హాజరైన పి డి జి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో దాతృత్వం కలిగిన, సమాజ సేవలో ముందుండే ప్రతాపని వెంకటేశ్వర్లు 50 మంది హమాలీలకు 20వేల రూపాయల విలువగల టవల్స్ టీషర్ట్స్ పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సమాజంలోని అవసరార్థులకు ఏదో ఒక రకమైన సేవ చేయాలని కోరారు మరియు రైతు దినోత్సవ సందర్భంగా రైతులకు సన్మానం చేస్తూ సమాజానికి రైతు వెన్నుముక అని రైతు లేనిదే దేశం లేదని, రైతులందరూ సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని అప్పుడే దేశం బిక్షంగా, బాగుంటుందని అన్నారు.మరియొక పి డి జి లయన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ లోని సభ్యులు చేస్తున్నటువంటి సేవలు అమోఘమని, ఎవరికీ ఏమీ అవసరమో అక్కడ మేము ఉంటామని, లయన్ సభ్యులు ముందు వరుసలో ఉండి సేవ చేస్తుంటారని కొనియాడారు. అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ తొరూర్ లయన్స్ సేవ చేయటంలో జిల్లాలో ముందు వరుసలో ఉండే విధంగా ప్రతి ఒక్క లయన్ సభ్యుడు సేవ చేస్తుంటారని, వారందరికీ నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. దాత లయన్ ప్రతాపని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తనకు ఉన్నంతలో ఎంతో కొంత సమాజానికి సేవ చేస్తే ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. సీనియర్ లయన్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ లయన్ అంటేనే దాతృత్వం కలిగిన వ్యక్తి అని, దాతృత్వం కలిగిన వ్యక్తులే లయన్స్ క్లబ్లో కొనసాగుతారని లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏ డి సి ఎస్ లయన్ రేగురి వెంకన్న,ఏ డి సి ఎస్ లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ వెంకట్ రెడ్డి, లయన్ కోనే ప్రభాకర్, లయన్ దామెర సరేష్ లయన్ దారం కుమారస్వామి కోశాధికారి లయన్ శంకర్ పాల్గొన్నారు

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26,మేజర్ న్యూస్:మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ క్యాంపు కార్యాలయం లో ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్, ఆధ్వర్యంలో బయ్యారం పి ఏ సి ఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజ్ అన్సారీ,ఇస్లావత్ రమేష్,షేక్ ముజ్జు,సిద్దు నాయక్,విక్రమ్,ఫరూక్, సతీష్,గోపాల్,ఇంతియాజ్,హస్సన్,బాబీ,అరిఫ్ తదితరులు పాల్గొన్నారు...

# శ్రమజీవుల అండ ఎర్రజెండా




**- సమస్యలు తీరేవరకు పోరాటాలు, త్యాగాలే కమ్యూనిస్టు నైజం**

**- దేశంలో వంద సంవత్సరాలు దాటిన ఏకైక పార్టీ సిపిఐ**

**- కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

**- ఘనంగా 100వ ఆవిర్భావ దినోత్సవం**

మరిపెడ,డిసెంబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):శ్రమజీవులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది సిపిఐ జెండా అని,భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ వారిని చైతన్యవం తుల్ని చేస్తూ ముందుకు సాగుతుందని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మార గాని బాలకృష్ణ అన్నారు.గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అరుణ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ 1925 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ ఏర్పడి దేశవ్యాప్తంగా 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బడుగు బలహీన శ్రామిక కార్మిక వర్గాల హక్కులకై నిరంతరం పోరాటాలను చేస్తూ వారి హక్కుల కోసం ప్రభుత్వాలపై ప్రభుత్వ వీధి విధానాలపై నిరంతరం ఒత్తిడి తెస్తూ పెట్టుబడి వర్గాలు ఒత్తిడి నుండి కార్మికులకు కార్మికులకు రావలసిన హక్కులకు ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా 100 సంవత్సరాల్లోకి అడుగుపెట్టిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అనేక పార్టీలు వచ్చి అంతరించి పోయినాయి కానీ వంద సంవత్సరాలు అయిన తన మనుగడని నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల హక్కులకై పోరాడే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల పేదరికం కార్మిక శ్రామికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ఈ భూమి ఉన్నంత కాలం సిపిఐ పార్టీ ఉంటుందని ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవులంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని భవిష్యత్తులో పార్టీని మరింత విస్తరించ చేస్తాం ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,వీరేందర్,లింగయ్య, రాములు,యాకన్న తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమానికి సంతకం లాంటి వ్యక్తి వేం నరేందర్ రెడ్డి



ఇనుగుర్తి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలం కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూరెల్లి సతీష్ మాట్లాడుతూ సంక్షేమానికి సంతకం లాంటి వ్యక్తి వేం నరేందర్ రెడ్డి అంటూ కొనియాడారు.మహబూబాబాద్ జిల్లా ముద్దు బిడ్డ అభివృద్ధి ప్రదాత వేం నరేందర్ రెడ్డి కేసముద్రం మండలం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడి పదవిలో ఉండడం చాలా గొప్ప విషయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు కేక్ కోసి వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా వృద్దులకు అరటి పండ్లను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,గుజ్జునూరి బాబురావు, మండల మహిళా అధ్యక్షురాలు ఓర్రె కవిత,పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,మాజీ ఎంపిటిసి భూక్య భద్రమ్మ మీటు నాయక్,భూక్య వెంకన్న, చెట్టబోయిన యాకన్న మరియు వివిధ గ్రామలయూత్కాంగ్రెస్నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు లేని పోరాటం లేదు






**భారత్ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు**

**సిపిఐ ఆవిర్భావదినోత్సవ వేడుకలో**

**జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి**

**రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు**

తొర్రూర్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జండాను తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని విశ్రాంతి భవనం యందు అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరావు హాజరై వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని అప్పటి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధపోరాటం,పున్నావురాయిలర్ పోరాటం,తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర సిపిఐ పార్టీ అన్నారు. ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే హక్కు ఉందన్నారు. తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్దలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శాతం ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి బి విజయ సారథి అనంతరం సిపిఐ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్,నాయకులు మండల నాయకులు గణపురం లక్ష్మణ్,వీరన్న, ఎం.వెంకన్న ఎం.యాకయ్య, ఐలయ్య,బిక్షపతి, సోమన్న చంద్రయ్య, మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కర్షకుల కోసం పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదే



**మండల కార్యదర్శి బైసస్వామి**

**100 సంవత్సరాల వేడుకలోసిపిఐ జెండా ఆవిష్కరించిన మండల కార్యదర్శి.**

నెల్లికుదురుడిసెంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య) నిరంతరం కర్షకుల కోసం పోరాటాలు చేసినఘనత భారత కమ్యూనిస్టుపార్టీ దేనని సిపిఐ మండల కార్యదర్శి బైసస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకునివంద సంవత్సరాలలో అడుగెడుతున్న తరుణంలో సిపిఐ పార్టీజెండాను మండల కార్యదర్శి బైస స్వామి ఆవిష్కరించారు. అంతరం వారు మాట్లాడుతూనైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగాభూమికోసం,గుత్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసంలక్షల ఎకరాల భూమిని పంచినచరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. కార్మికుల కోసం కర్షకుల కోసంఅనేక పోరాటాలు చేసిన చరిత్ర గలది సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులుచీకటి సోమయ్య,చిర్ర వెంకటేశ్వర్లు,టి వెంకట్ రెడ్డి,సత్యనారాయణ, గంట నాగన్న,ఎస్ కే రఫీ,శ్యామల్ సలీం,బి రాజేష్,ఇత్తారి,పద్మ,సుధాకర్ రెడ్డి,శ్రీరామ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లో ముసురుకు**

**మొలుకెత్తిన వరి ధాన్యం**

**అధికారుల నిర్లక్ష్యం తో బారీ నష్టం**

తొర్రూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఆరు కాలం కష్ట పడి





పగలనకా రాత్రనక కాయ కష్టం చేసి విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొని పెట్టుబడి పెట్టి పండించిన పంటను ప్రభుత్వ మాట విని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యం కొనక కొన్న కాంటా పెట్టక కాంటా పెట్టిన గోడౌన్లకు తరలించే ప్రక్రియ మొదలుకాక తొర్రూర్ అమ్మాపురం రోడ్డులో గల పిఎసిఎస్ పక్కన ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిన్న మొన్నటి వానకు వరి మొలకలు ఎత్తి ఉన్నాయి. కొనని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసి మొలకెత్తి ఉన్నాయి. కాంటాలు నిర్వహించాలని రైతులు వారం రోజులు నుండి గగ్గో లుపెడుతున్నా కాంట పెట్టక మిల్లులకు తరలించకపోవడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొలకెత్తిన ధాన్యం

**ఘనంగావేంనరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే**



నెల్లికుదురుడిసెంబర్ 26మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంమహా అన్నదానం నిర్వహించరు. కాగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅడుగులో అడుగై నిరంతరంముఖ్యమంత్రి సలహాదారులుగా ప్రజలకుఅందుబాటులో ఉంటూసేవలందిస్తున్న నరేందర్ రెడ్డి కి ప్రత్యేకంగాజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,కేసముద్రంమార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మైనార్టీ మండల అధ్యక్షులుఎండి మౌలానా,పెరుమాండ్ల జగన్,మార్కెట్ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్లు,నాయకులు జెల్ల సోమయ్య,సుందర్ నాయక్,ఆకుల కొమరయ్య,నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

## జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి రాములు



తొర్రూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని ఆయిల్ ఫెడ్ అధికారి సిహెచ్. రాములు కోరారు. జిల్లాలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనలో ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ జిల్లాలో 8500 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు ఉందని, 300 పై చిలుకు ఎకరాల్లో పంట (కోతకు) దిగుబడికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏడాది లక్ష మొక్కలను రైతులకు అందించడం జరిగిందని,హరిపిరాలలో ఉన్న నర్సరీలో 4లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. డీడీలు కట్టిన రైతులు పామ్ ఆయిల్ మొక్కలను తీసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ విస్తరణకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఆయిల్‌పామ్ సాగులో చీడపీడలు, వర్షాలు, కోతులు, అడవి పందులు, గాలివానలతో ఎలాంటి నష్టం ఉండదన్నారు. అలాగే ఆయిల్ పామ్ తోటలో అంతర పంట లను సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు పండించిన వీటి గెలల విక్రయాల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. తొర్రూరు శివారు గోపాలగిరి గ్రామంలో  పరిశ్రమ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఫ్యాక్టరీ వరకు పంట రవాణా ఖర్చులను పూర్తిగా టీఎస్ ఆయిల్‌ఫెడ్ భరిస్తుందని తెలిపారు. ఈ పంటకు చీడపీడలు, కోతుల బెడద దొంగల బెడద లేదని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందాలని కోరారు. మూడేళ్లు కష్టపడితే కొన్ని ఏళ్ల పాటు దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ లింగాల తిరుపతి



పరకాల రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ పరకాల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు వారి తల్లి దగ్గు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది  గురువారం లక్ష్మీ దశదినకర్మలో బి ఆర్ ఎస్ నడికుడ మండల అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి మండల కన్వీనర్ లింగాల తిరుపతి పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతురాల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారివెంట నాయకులు పాలడుగుల కుమారస్వామి. పేర్వాల రమేష్ .సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి ఆశీస్సులతో ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి





## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ఆశీస్సులతో ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కదిర సురేందర్,బండారు  వెంకన్న,బండారు దయాకర్,టౌన్ అధ్యక్షులు రావుల మురళి తో కలిసి బర్త్ డే కేక్ కట్ చేసి వేం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి ఆశీస్సులతో కేసముద్రం లో డిగ్రీ కాలేజ్ ఇప్పటికే ప్రారంభం కాగా, పాలిటెక్నిక్ కాలేజ్, 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్,30 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని, మండల కేంద్రంలోని రోడ్లు వెడల్పు చేసి, సెంట్రల్ లైటింగ్ సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేం నరేందర్ అన్న సంక్షేమానికి మారుపేరని, ఆయన ఆశీస్సులతో ఈ ప్రాంతం త్వరితగరిత్తిన అభివృద్ధి చెంది ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వేం నరేందర్ రెడ్డి జన్మదినం పురస్క రించుకొని ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు ఎండీ ఆయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,దామెర కొండ ప్రవీణ్ కుమార్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్,మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలెపాక నాగరాజు, ప్రముఖ వ్యాపారవేత్త ఓలం రాజు, తేరాల శ్రీనివాస్,తేరాల వీరభద్రం,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, మహమ్మద్ నవాజ్ అహ్మద్,సామల నర్సయ్య, షేక్ ముజ్జు,మూల భూలోక్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్, గండి శ్రీనివాస్,కాలే కట్టయ్య, తోట అఖిల్ , యశ్వంత్,తండ వెంకన్న, నరేటి కొమురయ్య, చెడిపల్లి ఎలేందర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, సుందర్ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు,గుంటి రామచందర్, వాంకుడోత్ రాజా తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

పరకాల రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్:నడి కూడ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు .మురాల సుజాత. సుధాకర్ రావు వారి కుమార్తె. . ప్రత్యూష.. నితిస్ సాయి కృష్ణ. ల వివాహా మహొత్సవానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు  హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట నాయకులు మనోహర్ రావు కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఆశీర్వాదం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల డిసెంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు గురువారం దేవరుప్పుల మండలంలోని పెద్దతండ గ్రామానికి చెందిన గుగులోతు భాస్కర్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న లోడంగి అశోక్ యాదవ్ మండల నాయకులు గుగులోతు రాజేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు సుధాకర్ గ్రామ నాయకులు తదితరులు.

# తొర్రూర్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ






**తొర్రూరు డి.ఎస్.పి క్రిష్ణ కిషోర్**

**స్వాగతం పలికిన సీఐ జగదీష్**

తొర్రూరు డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్తొర్రూర్ డిఎస్పి క్రిష్ణ కిషోర్ పోలీస్ స్టేషన్లను వార్షిక సందర్శనలో భాగంగా తొర్రూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం పర్యవేక్షించారు. డి.ఎస్.పి రాక సందర్భంగా తొర్రూర్ సిఐ కె జగదీష్ ఎస్సైలు జి ఉపేందర్ రాంజీ నాయక్ స్వాగతం పలికారు. తదుపరి పోలీస్ స్టేషన్ రికార్డులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకము గా మెలగాలి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిఐ జగదీష్ ఉపేందర్ రాంజీ నాయక్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):నిరంతరం శ్రమించే శ్రామికుడు, మృదుస్వభావి స్నేహానికి నిలువెత్తు నిదర్శనం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో తన మిత్రుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులో అడుగై, నిరంతరం నీడగా ఉన్నా స్నేహశీలి, ప్రభుత్వంలో సలహాదారుడిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వెం నరేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి, కేక్ కట్ చేసి బాణ సంచాలు కాల్చి స్వీట్లు పంచి, జిల్లా కేంద్రంలో 2000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకల్లో పాల్గొన్న నాయకులుమహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్వ్యవసాయం కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వార్డు కౌన్సిలర్స్, బుజ్జి వెంకన్న , విజయలక్ష్మి, హరి సింగ్ ,రవి అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, కొరివి మండల ప్రెసిడెంట్ అంబటి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, బత్తుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మరిపెడ కాలం రవీందర్ రెడ్డి, టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, ఐ ఎన్ టి యు సి,జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్, టౌన్ ప్రధాన కార్యదర్శి మాందటి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అజ్మీరా సురేష్, నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి సీతారాంరెడ్డి, అంగోత్ వెంకన్న బండి మల్లేష్ ఆముకోద్ సురేష్, దయ్యాల శ్రీధర్ కొన్ని రామకృష్ణారెడ్డి తల్లూరి గంగాధర్ జిల్లా నాయకులు , బయ్యారం మండల పిఎస్ఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్ కెసముద్రం మండల ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు, బండారు చిరంజీవి, గండు కార్తీక్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ, నాయకులు రియాజ్, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ సిద్ధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతన్ రామరాజు, గుంజే హనుమంతు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాంధీ వీరన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాల్ల వెంకటేశ్వర్లు భువనగిరి గిరిధర్ గుప్తా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్, మైనార్టీ సెల్ నాయకులు,నాయకులు, ఆవుల సతీష్, శేఖర్, నాజర్, హలీం జాకీర్ ఫయాజ్, మహమ్మద్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి ఏ బ్లాక్ అధ్యక్షాలు ముక్యా విజయలక్ష్మి, 13 వార్డ్ నాయకులు, నలమస రవీందర్, సంతోష్, వెంకటేష్, రాజమ్మ సిరిపురం వీరన్న టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బట్టుదేవ్ సింగ్ బండి వెంకన్న, దండెం వెంకన్న భూక్యా సురేష్, 17 వార్డు లింగన్న, ఇంచార్జి బీమా నాయక్, మహిళ నాయకులు వినోద సరస్వతి తదితరులు పాల్గొన్నారు

**అయ్యా నరేందర్ రెడ్డి సారూ నూరేండ్లు చల్లంగా వర్ధిల్లు**



కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన వేం నరేందర్ రెడ్డి చిత్రపటానికి ఓ వృద్ధురాలు రెండు చేతులు జోడించి ఆప్యాయతతో దండం పెడుతూ అయ్యా .. నరేందర్ రెడ్డి సారూ.. నూరేండ్లు చల్లంగా వర్ధిల్లు.. అంటూ ఆశీర్వదించగా చూపరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఎస్సీ విభాగం నాయకులు తిప్పర్తి శ్రీధర్



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లో ని వారి గృహంలో టీపీసీసీ ఎస్సీ విభాగం నాయకులు తిప్పర్తి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అలాగే రాబోయే రోజుల్లో ఇంకా అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా తిప్పర్తి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దళితులకు పార్టీలో,ప్రభుత్వంలో సమున్నత అవకాశాలు కల్పించాలి అని అడిగానని దీనికి సానుకూలంగా స్పందించరని తెలిపారు వీరి వెంట స్థానిక నాయకులు ఉన్నారు

# ఘనంగా సి.పి.ఐ పార్టీ ఆవిర్భావ ప్రదర్శన జిల్లా కార్యాలయం ముందు జెండావిష్కరణ










## 100 ఏండ్లుగా దేశ ప్రజల కోసం సి.పి.ఐ పోరాడిన చరిత్ర సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి.

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సి.పి.ఐ పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ శ్రేణులతో ప్రదర్శన నిర్వహించి సిపిఐ జిల్లా కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో ఈ దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఆవిరి ఆవిర్భవించినటువంటి సిపిఐ పార్టీ నేటికి 99 సంవత్స రాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్న చరిత్ర సిపిఐ పార్టీదని కొనియాడారు. నాడు బ్రిటిష్ తెల్లదొరలకు వ్యతిరేకం గా పోరాడి తరిమికొట్టిన చరిత్ర నుండి మొదలుకొని భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఘనమైన చరిత్ర సిపిఐ ది అన్నారు భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి, నిజాం నవాబుకు గోరి కట్టి తెలంగాణ పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూముల ను పంచిపెట్టిన చరిత్ర సి.పి.ఐ ది అన్నారు. రజాకార్లు భూస్వామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేద ప్రజలకు అండగా నిలబడి కారంపొడి బరిసెలు, రోకలిబండలు చేత భూమి విరోచితమైన పోరాటం చేసి 4500 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకుల ప్రాణాలు త్యాగం చేసి తెలంగాణ గడ్డపై రక్తం చిందించిన చరిత్ర సిపిఐ ది అన్నాను దేశవ్యాప్తంగా అధికారం ఉన్నా లేకపోయినా 100 సంవత్సరాలు బ్రతికి ఉన్నదంటే ప్రజలు అండగా ఉండి పేదలు భుజంపై జెండాను మోశారు కాబట్టే సజీవంగా బ్రతికి ఉందన్నారు. భవిష్యత్తులో మానవ మనుగడ ఉన్నంతకాలం ఈ ఎర్ర జెండా పేద ప్రజలకు అవసరమని, అండగా ఉంటుందని తెలిపారు. అధికారంలో ఉన్నంతవరకే కనపడే పార్టీలకంటే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం తో ప్రపంచవ్యాప్తంగా నికార్సుగా నిలబడే ఈ ఎర్రజెండే దేశ ప్రజలకు దిక్సూచని తెలిపారు. అందుకే స్థానిక సంస్థల్లో సిపిఐ పార్టీని గెలిపించాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగు తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేశపల్లి నవీన్,చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్ర శ్రావన్ వెలుగు శ్రావణ్, ఎండిఫాతిమా ఎండి మహిమూద్, కేదాసు రమేష్, అజ్మీర వేణు,వంకా యలపాటి చిరంజీవి, ఆబోతు అశోక్, కూరాకులపాల్, తోట రాజకుమారి,మంద శంకర్, ఆలేటి మహేష్,పురం భాగ్యమ్మ, ఎర్రోజు పద్మ, ముడుసు రాణి, మిర్యాల మల్లికార్జున్, తోట రమేష్, బెల్లం శ్రీకాంత్, తండా శ్రీనాథ్, వీరేందర్, హర్షవర్ధన్, వికాస్, మైసశీను,అక్కినపల్లి శ్రీను, గాదెంశ్యాంప్రసాద్, పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణ పనులు ఆపాలని మహిళల ధర్నా..



రోడ్డు విస్తరణ పనులు ఆపాలని మహిళల ధర్నా

80 ఫీట్లు వెడల్పు వద్దు 60 ఫీట్లు చేయాలని డిమాండ్..

కేసముద్రం,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయాలని పలువురు మహిళలు ధర్నాకు దిగిన సంఘటన కేసముద్రం విలేజ్ లో గురువారం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే.. కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి కోరుకొండ పల్లి క్రాస్ రోడ్డు వరకు 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ చేసేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం సంబంధిత అధికారులు గురువారం మార్కింగ్ చేశారు. ఈ క్రమంలో పలువురు మహిళలు రోడ్డును 80 ఫీట్లకు విస్తరించడం వల్ల తమ ఇండ్లు,షాపులు,ఖాళీ స్థలాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డు వెడల్పును 60 ఫీట్ల వరకే చేయాలని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. ప్రజల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రోడ్డు విస్తరణను 60 ఫీట్లకు తగ్గిస్తుందా...? లేదా 80 ఫీట్లే చేస్తారా అనేది వేచి చూడాల్సిందే మరీ.ఈ కార్యక్రమంలో పలువురు బాధిత కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

## మహోజ్వల పోరాట చరిత్ర సిపిఐ సొంతం

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి

## తక్కళ్లపల్లి శ్రీనివాస రావు




హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:దేశ స్వాతంత్రంకోసం బలిదానాలు చేసి అనేక పోరాటాలు నిర్వహించిన పార్టీ, త్యాగాలకు నిలయమైంది సిపిఐ మాత్రమే నని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ శత వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరాలు లేని సమాజం కోసం పేదవాడి రాజ్యం రావాలని, కులాలకు, మతాలకతీతంగా సమసమాజ స్థాపనకై నిత్యం ప్రజల చైతన్యం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం స్వరాజ్యం కావాలని ఎలుగెత్తి చాటిందని, దున్నేవానికి భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని దేశవ్యాప్తంగా పేదలకు భూమి పంచిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. సిపిఐ ఆద్వర్యంలో జరిగిన భూ పోరాటాల్లో లక్షలాది మంది పాల్గొన్న చరిత్ర ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరీకీ వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నైజాం రాజ్యంలో దొరల గడీలను కూలదోసి గ్రామాల్లో ప్రజాస్వామ్యంను కాపాడుట కోసం 3000 గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకుల బలిదానంతో ఈ ప్రాంత స్వేచ్ఛ వాయువుల కోసం రక్త తర్పణము చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పూట చరిత్రను నేటి తరానికి అందించేందుకు పాఠ్యాంశాలలో చరిత్ర చేర్చాలని, నాటి అమరుల స్పూర్తి తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయంపై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు ప్రశ్నించే గొంతుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి కరుణాకర్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు మునగాల బిక్షపతి, కర్రె లక్ష్మణ్, భాషబోయిన సంతోష్, యెషబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, శంకర్ నాయక్, కొట్టెపాక రవి, కొట్టే వెంకటేష్, గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ పేరుతో నకిలీ వెబ్సైట్

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య): https://meesevatelangana.in పేరుతో ఓ నకిలీ వెబ్సైట్ను కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ప్రారంభించారు మరియు అది మన మీసేవ వెబ్సైట్కి ప్రతిరూపం. కొత్త కేంద్రాల కేటాయింపుల కోసం డిపాజిట్లు కూడా సేకరిస్తున్నారు. దయచేసి ఈ నకిలీ వెబ్సైట్ గురించి వి ఎల్ ఈ లు మరియు పౌరులందరికీ తెలియచేయునది ఏమనగా నకిలీ వెబ్సైట్లో లాగిన్ చేయవద్దని లేదా నకిలీ వ్యక్తులకు ఎలాంటి మొత్తాన్ని చెల్లించవద్దని అందరికీ తెలియచేస్తున్నాం. వెబ్సైట్ లింక్: https://meesevatelangana.in% మేము వీలైనంత త్వరగా వెబ్సైట్ను మూసివేయడానికి ప్రయత్నిస్తున్నామని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సాక్షి రిపోర్టర్ దంపతులను ఆశీర్వదించిన సిరికొండ



మొగుళ్లపల్లి డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల సాక్షి రిపోర్టర్ చింతకిందిరమేష్ – శ్రావణి దంపతులను తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి హనుమకొండ లోని రాంనగర్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెల్లి రమేష్ గౌడ్, బి ఆర్ఎస్ మండల కోశాధికారి దోమ కుంట్ల రమేష్, యూత్ అధ్యక్షుడు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



డోర్నకల్ డిసెంబర్ 26: మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకొనిరావడానీకి కీలక పత్ర పోషించిన ప్రభుత్వ సలహాదారులువేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను డోర్నకల్ మండలంలో ఘనంగా నిర్వహించారువేం నరేందర్ రెడ్డి 66వ పుట్టినరోజు సందర్భంగా గాంధీ సెంటర్లో భారీ కేకులు కట్ చేసి పెట్టాను పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత బత్తుల.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ దురంధరుడు, దిగ్గజయుడు వేం నరేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సలహాదారుగా అనేక విషయాల్లో సలహాలు సూచనలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన పథకాలను అందించి ఆరు మాసాల్లోనే ప్రజల మన్నలు పొందేందుకు పథక రచన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ వీరన్న,వైస్ చైర్మన్ కోటిలింగం, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, నాయకులు సుమేర్ జైన్,హరికృష్ణ,మాదా శ్రీనివాస్,తాళ్లూరి రామయ్య,ఎడమకంటి రవి,దబ్బశ్రీను,మంద రామారావు,అభి,షేక్ నజీర్,ఇమ్ము పాషా,శ్రీధర్,సుంకరి పవన్,ఖాదర్ బాబా,ఐలయ్య,డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



దేవరుప్పుల డిసెంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన వరి కోత మిషన్ డ్రైవర్ బానోత్ రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా గ్రామానికి చెందిన తోటి డ్రైవర్లు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో నాగరాజు రమేష్ అఖిల్ సోమ్లా యాకన్న మిగతా డ్రైవర్ లు కూడా ఉన్నారు.

# డిటెన్షన్ విద్యా విధానం విరమించుకోవాలి




## ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను

కురవి డిసెంబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య ):పాఠశాలలో డిటెన్షన్ విద్యా విధానం విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కురవిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అధ్యక్షత జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాను మాట్లాడుతూ 5,8 తరగతుల్లో డిటెన్షన్ అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతాయని అన్నారు. ఈ విధానం తో పేద పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలే నష్టపోతాయని అయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన 63 సంవత్సరాల తర్వాత 2009లో విద్యాహక్కు చట్టం తెచ్చారని, అందులో 8వ తరగతి వరకు (ప్రాథమిక విద్య) ఫెయిల్ చేయరాదనే నిబంధన సెక్షన్ 16లో ఉందని, ఆయన అన్నారు. డిటెన్షన్ కోసం విద్యాహక్కు చట్టాన్ని కూడా మార్పు చేసి,ప్రైవేటు, కార్పోరేట్ వర్గాలకు చదువు అమ్ముకోనేలా చేసి, పేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యను దెబ్బ తీయడమేనని ఆయన అన్నారు. ఇప్పటికీ దేశంలో ఉన్నత విద్యలో ప్రవేశించే వారు కేవలం 23%,శాతంలో ఎస్సీల్లో 11.6%, ఎస్టీల్లో 7.3% మాత్రమే ఉన్నారు. మన దేశ అక్షరాస్యత 74.04 వుందని ఈ నిర్ణయం వల్లన మరింత డ్రాఫవుట్స్ పెరుగుతారని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతారని ఆయన అన్నారు. ఈ నిర్ణయంతో బాలిక విద్య మరింత దిగజారుతుందని, బాల్య వివాహాలు పెరుగుతున్నాయన్నారు. అనంతరం. ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ డిటెన్షన్ విధానం వలన 5,8 తరగతుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు డ్రాపౌట్స్ కావడం, బాలకార్మికులుగా మారడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్య, విద్యార్థి యొక్క సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసేదిగా ఉండాలి కాని కేవలం సంవత్సరం చివర్లో పెట్టే పరీక్షల్లో వచ్చే మార్కులు / గ్రేడ్లతో విద్యార్థుల జ్ఞానాన్ని కొలవడం సరైంది కాదని విద్యావేత్తలు, మానసిక నిపుణులు ప్రకటించారని, ఆయన అన్నారు. కార్పొరేట్ మయమైన ప్రభుత్వాలకు అవి కనబడటం లేదని ఏద్దేవా చేశారు. దేశంలో మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు కూడా ఈ అంశంపై పలు సూచనలు తెలిపాయని వాటిని పరిగణనలోకి తీసుకుని నాన్ డిటెన్షన్ కొనసాగించాలని ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.విద్యాశాఖ మంత్రిని నియమించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి అయన అన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు. విద్యారంగం. దివాళా తీస్తుందని ఫుడ్ ఫాయిజన్ ఘటనలు, గురుకులాల్లో అనేక సమస్యలు బయటకు వచ్చిన వాటిని ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని ఆయన అన్నారు. . పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని సంక్షేమ వసతిగృహాలు, యూనివర్శిటీలలో సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ తీర్మానం చేస్తుందని నాగరాజు తెలిపారు. ఈ సమావేశాలలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్,మహబుబాబాద్ జిల్లా ఎస్.ఎఫ్.ఐ కన్వీనర్ పట్ల మధు ,జిల్లా కో కన్వీనర్లు సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు,మహబుబాబాద్జిల్లానాయకులుసింహాద్రి,గుండ్లరాకేష్, మురళి,మౌలానా,మహేష్ ,వినయ్ మరియు ఎస్.ఎఫ్.ఐ రాష్ట నాయకత్వం పాల్గొన్నారు.

## గ్రోమోర్ రైతు సంబరాలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన డ్రా లో బుల్లెట్ బండిని గెలుపొందిన ఓటాయి గ్రామానికి చెందిన రైతు మాలోత్ గణేష్



కొత్తగూడ, డిసెంబర్ 26 (మేజర్ న్యూస్ (సూర్య) కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారిచే రాష్ట్ర వ్యాప్తంగా,నిర్వహించిన గ్రోమోర్ రైతు సంబరాలలో ఉత్పత్తులు భాగంగా కోరమండల్ 20- 20- 0 -13 మరియు 16-20-0-13 కు సంబంధించి డ్రా లో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయిగ్రామానికి చెందిన మాలోతు గణేష్ అనే రైతు కి బుల్లెట్ బైక్ డ్రాలో గెలవడం జరిగింది. ఈ వాహనాన్ని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ తో కలిసి డ్రాలో గెలుపొందిన మాలోత్ గణేష్ కు బహుమతి అందజేశారు.మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్,ఓటాయి, ప్రొఫెసర్ పబ్బ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా తీసిన డ్రా లో కొత్తగూడ మండలం ఓటాయి గ్రామానికి రావడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.రైతుల లైసెన్సు కలిగి ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే కంపెనీ నుండి వచ్చే స్కీములు ఇన్సూరెన్స్ లు రైతులు అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఆఫీసర్ నరేష్, సీనియర్ అగ్రణమిస్ట్ వినోద్, డిస్ట్రిబ్యూటర్ మహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ ఓటాయి పబ్బశ్రీనివాస్ గుప్త ,వెంశెట్టి సోమయ్య .డీలర్ లు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో జరిగే సిఎం కప్ క్రీడా పోటిలకు కాలువ నందిని

వరంగల్ ప్రతినిధి డిసెంబర్26 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ లోని ఓ సీటిలో డిసెంబర్ 20న జరిగిన జిల్లా స్థాయి జూడో 40 కేజీల సిఎం కప్ క్రీడా పోటీల్లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యర్థిని కాలువ నందిని ప్రధానస్థానం సాధించింది. ఈ క్రీడా లో భాగంగా కాలువ నందిని ని రాష్ట్రా స్థాయి జూడో సీఎం కప్ స్పోర్ట్స్ కరీంనగర్ స్కూల్ లో జరిగే పోటిలో కాలువ నందిని 40కెజిల విభాగంలో పాల్గొననుంది. ఈ పోటిలు ఈ నెల 27 తారీఖు నుండి 30వరకు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. వేణు,వ్యాయమ ఉపాధ్యముడు బి. వీరస్వామి తలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, ఉషారాణి,శ్రీదేవి,ఎ రాజు, లింగమూర్తి,విజయ్, రూపరాణి,సదనందం చేర్మెన్,రజిత,మధవరావు గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## తండ్రి మందలించాడని పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య

దేవరుప్పుల డిసెంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య):తన తండ్రి మందలించాడని పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ కథనం మేరకు.. మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన చిలుకాని శ్రీను తండ్రి ఎల్లయ్య అను అతడి పెద్ద కుమారుడు చిలుకాని నవీన్ (23) మూత్ర విసర్జన సమస్యతో బాధపడుతుండగా అతని తండ్రి శ్రీను జనగామ హాస్పిటల్ కు తీసుకెల్లి చికిత్స చేయించి ఇంటికి తీసుకొచ్చాకా ఇలాంటి ఆరోగ్య సమస్య ఉందని నాకు ఇంతకు ముందు ఎందుకు చెప్పలేదని మందలించినందుకు మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి బుధవారం ఉదయం 6 గంటలకు వాంతులు చేసుకుంటుండగా ఏం జరిగిందని తన కుమారుడు నవీన్ ను అడగగా పురుగుల మందు తాగినాను అని చెప్పాడు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించుచుండగా గురువారం రాత్రి మరణించాడని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




హనుమకొండ ప్రతినిధి,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో సర్క్యూట్ హౌస్ రోడ్డు స్పందన మానసిక వికలాంగుల ఆశ్రమంలో వికలాంగులకు పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము,పేద మధ్య తరగతి వారికి అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజల కోసం శ్రమించే ప్రజా నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్, కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ సెక్రెటరీ గోవిందు శ్వేత, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, జిల్లా నాయకులు వల్లాల జగన్,హనుమకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ ఈర మహేందర్, సామ్రాట్, మధుగారు, సిద్ది రమేష్, ఐలయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకాని నవీన్ పార్థివదేహానికి నివాళులు

### బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు




దేవరుప్పుల డిసెంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని మధాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు సినియర్ నాయకుడు చిలుకాని శ్రీను కూమారుడు చిలుకాని నవీన్ (23) బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నవీన్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు. నివాళు లర్పించిన వారిలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్ నాయక్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల పార్టీ నాయకులు శీల తిరుమలేశ్ యాదవ్ తాటిపెల్లి మహేష్ మడికొండ ఎల్లయ్య స్థానిక నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ బానోత్ యాకు నాయక్ మాజీ సర్పంచ్ గుర్రం స్రవంతి క్రాంతి కుమార్ భూక్యా శ్రీను నాయక్ నాగరాజు గుర్రం యాకస్వామి బెజగం ఎల్లయ్య గ్రామ నాయకులు తదితరులు.

# పోరాటాల పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు



## పోరాటాల పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు

### సమ సమాజ నిర్మాణం కోసం అనేక పోరాటాలు చేసిన పార్టీ

### మావోయిస్టు పార్టీతో సహా దేశంలోని కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

భీమదేవరపల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ సూర్య:హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐరాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం సిపిఐ అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిందని అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని పరిశ్రమలు బ్యాంకులో ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేద మధ్యతరగతికి కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. పరిశ్రమలు ప్రైవేటు చేతుల్లో ఉంటే కార్పొరేట్లకు ఊడిగం, రిజర్వేషన్లు అమలు కావన్నారు పేదవానికి నాణ్యమైన విద్య అందడం లేదని డబ్బుంటేనే నాణ్యమైన విద్య అనే పరిస్థితి ఉందన్నారు. కమ్యూనిస్టులు ఐక్యం కావాలని మావోయిస్టు పార్టీతో సహా అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు అప్పుడే పేద మధ్యతరగతి వారికి మంచి రోజులు వస్తాయన్నారు. ప్రపంచం కమ్యూనిజం వైపు చూస్తుందని దేశంలో కమ్యూనిస్టులు ఏకమై కష్టజీవుల మంచి కోసం పేదవాడి రాజ్యం కోసం కలిసి పోరాడాలని అన్నారు. పెట్టుబడిదారీ పార్టీలు బిజెపి కాంగ్రెస్ పేదల బాగు పట్టించుకోని కమ్యూనిస్టులు మాత్రమే పేదల పక్షాన పోరాటం చేస్తారని అన్నారు. యువతకు ఉద్యోగాలు 8 గంటల పని దినాలు కనీస వేతనాలు ప్రజల హక్కుల కోసం పోరాటాలు ఉద్యమాలు బలిదానాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నాయకులు జుర్రు సంపత్, ఆదరి రమేష్, కొంగల రామచంద్రారెడ్డి, మార్పు సంజీవరెడ్డి కృష్ణారెడ్డి, బోడ బాలరాజు, తిరుపతి, ఉప్పలయ్య స్వరూప, రంజిత్, మద్ది శీను, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కడెం హరీష్ కనబడుట లేదు



### క్వారీ గుంతలో పడ్డాడని తల్లిదండ్రుల అరణ్య రోదన

### ఎస్ ఐ జి ఉపేందర్

తొర్రూరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)బుధవారం 25.12.2024 సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో కడెం హరీష్ తండ్రి పేరు రాజాలు 17 సంవత్సరాలు ఇంటర్మీడియట్ ఫస్టియర్ ,అమ్మపురం అను అతడు తన ఇంటి నుండి బహిర్భూమి కని వెళ్లి తిరిగి చాలా సేపు అయినప్పటికీ రాకపోవడంతో సదర హరీష్ తల్లిదండ్రులు అమ్మపురం చుట్టుపక్కల వెతుకుతూ అమ్మపురం శివారుణ గల క్వారీ గుంత దగ్గర హరీష్ వేసుకునే చెప్పులను పోలి ఉన్న చెప్పులు కనిపించగా గుంతలో పడి ఉన్నాడేమోనని గురువారం సాయంత్రం వరకు వెతకగా ఆచూకీ దొరికనందున సదర్ హరీష్ తల్లి కడెం సునీత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ జి ఉపేందర్ తెలిపినారు.

# మండల పూజలో చివరి పడిపూజ





### పద్మనాభ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో

నర్సంపేట,డిసెంబరు26,మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం లో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం యందు మండల పూజ చివరి రోజున పద్మనాభ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ ఘనం గా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ కమిటి సభ్యులు స్వాములకు, భక్తులకు నవంబర్ 14 నుండి డిసెంబరు 26 వరకు 41 రోజులు నిత్య అన్నదానం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు చివరి రోజున పడిపూజ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ , ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు దాతలు సహకారం స్వామి వారి పడిపూజలు, పల్లివెట మరియు పంబఅరట్



శబరిమల జరుగువిధంగా జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాతలకు, గురు స్వాములకు మరి ముఖ్యంగా భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.అదే విధంగా ఆ స్వామి వారి కృప అందరి మీద ఉండాలని నర్సంపేట చుట్టూ ప్రకన ఉన్న ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ ,శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, కార్తీక్ , గురుస్వాములు బొట్ల నాగరాజు, అంకుశ్, రాయాసాబ్, లతోపాటు ఆలయ కమిటీ బృందం ఆలయ అర్చకులు గురుస్వాములు,ప్రసాదరెడ్డి, బీరం నాగిరెడ్డి, శ్రీనివాస్,గుమస్తా దేశి రాము పూల శ్రీధర్ మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి





వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 26 మెజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని రామానుజాపూర్ గ్రామ శివారులోని నాంచారమ్మ గుడికి దగ్గరలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన విద్యుత్తు షాకుతో గుర్రాల రమేష్ కు సంబంధించిన గేదె మృతి చెందినది. విషయం తెలుసుకున్న రైతు గుర్రాల రమేష్ చనిపోయిన తన గేదెవద్దకు వచ్చి కన్నీరు పర్యంతమయ్యారు. మృతి చెందిన గేద విలువ సుమారు 70 వేల రూపాయల ఉంటుందని గేద మృతితో తన కుటుంబ జీవన ఆదాయం కోల్పోయామని వాపోయాడు. అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం భూపాలపల్లి మండల్ ములుగు నియోజక వర్గంలోని రామ్ నాయక్ తండ గ్రామపంచా యతీ లో భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్ , రామ్ నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోరిక రవీందర్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును ధరంసోత్ పరమేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దారవత్ సమ్మయ్య, పోరిక అమ్రునాయక్, ప్రేమ్ సింగ్, ధరంసోత్ సమ్మయ్య, రతన్ సింగ్, సీత సమ్మయ్య, సంపత్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.